RNI NO.TELTEL/2023/90455

మన ప్రజాప్రతినిధి దినపత్రిక

ఎడిటర్: జ. శ్రీనివాస్ సంపటి : 2 సంచిక : 114 ఆదివారం ఫిబ్రవరి16 2025, పేజీలు - 4 వేల:2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

రిపోర్టర్లు కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
7382966665
7382566600

# ఎమ్మార్వో ను అడ్డుకున్న పత్తేపురం ప్రజలు

- ⇨249/బాబా3/1, 258/4 సర్వే నెంబర్ గల భూమి
- ⇨పత్తేపురం గ్రామంలో సర్వే చేయడానికి వచ్చిన ఎమ్మార్వో,ఆర్ఐ కి నిరసన సెగ
- ⇨ఆగ్రహించిన గ్రామ ప్రజలు
- ⇨తాతల తండ్రుల నుండి ఇదే నివాసంలో ఉన్నాము
- ⇨గ్రామపంచాయతీలో ఇంటి పన్ను నల్ల బిల్లు కడుతున్నాం
- ⇨కశవరావు మాకు గత కొన్ని సంవత్సరాల క్రితం ఇవ్వడం జరిగింది
- ⇨రామకృష్ణ అనే దొర ఇవాళ పెత్తనం చేలాయించి నోటీసులు జారీ చేయడం సరైనది కాదు
- ⇨తక్షణమే నోటీసులు తిరస్కరించాలని డిమాండ్ మీడియా మిత్రులు మాకు సపోర్ట్ గా ఉండాలి
- ⇨మా పత్తేపురం గ్రామానికి రక్షించుకుంటాము మా ఇల్లు మాకు కావాలి
- ⇨జై పత్తేపురం అంటూ పెద్ద ఎత్తున నినాదాల





మనప్రజాప్రతినిధి//నేరేడు చర్ల:పత్తేపురం గ్రామంలో ఎస్సీ బీసీ ఇల్లు ఉన్నాయి, మా ప్రాణాలు తెగించైనా మా పత్తేపురం గ్రామాన్ని మేము కాపాడుకుంటాం ముక్కు ముఖం తెలవకుండా వచ్చి గతంలో మాకు కేశవరావు అనే దొర పొలాలకు సంబంధించిన భూమి మా పేదలకు ఇవ్వడం జరిగింది ఆ భూమిలో ఎస్సీ బీసీ ప్రజలు కొన్ని సంవత్సరాల నుండి నివాసం కట్టుకొని జీవనం కొనసాగిస్తున్నారు తక్షణమే అధికారుల చొరవతో మా పత్తేపురం గ్రామానికి సరైన న్యాయం జరగాలని మా గ్రామ ప్రజలు కోరుకుంటున్నాము నా బతుకులు రోడ్డుమీద పడితే మా పిల్లల భవిష్యత్తు మేము ఎలా ఉండాలి కాబట్టి మాకు ప్రభుత్వం, ప్రింట్ మీడియా ఎలక్ట్రాన్ మీడియా సపోర్టుగా ఇతర విద్యాసంస్థల సంఘాలు పార్టీలకు అతీతంగా మా పత్తేపురం గ్రామానికి కాపాడాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు నిన్న సూర్యాపేట జాయింట్ కలెక్టర్ రాంబాబుకి వినతి పత్రం అందజేయడం జరిగింది వారు సానుకూలంగా స్పందించారు, మేము గత 70 సంవత్సరాల నుండి నివసిస్తున్నాము మాకు హక్కులు ఉన్నాయి దానం చేసిన భూములు తిరిగి ఇవ్వమనడం అనేది కరెక్ట్ కాదు రాధాకృష్ణ కోర్టు ద్వారా స్టే తీసుకురావడం గ్రామానికి సంబంధించిన గుడి,బడి అంబేద్కర్ విగ్రహం, సీసీ రోడ్లు, మురుగు కాలువలు నిర్మాణం చేసుకోవడం జరిగిందన్నారు. దళితులు నిర్మించుకున్న ఇండ్లకు గ్రామపంచాయతీ రికార్డులు పేర్లు నమోదు చేసుకొని ఇంటి పన్ను కూడా చెల్లిస్తున్నారని తెలిపారు. కేశవరావుకు సంబంధించి వారి కుటుంబ సభ్యులలో ఒకరైన మూడో తరం కు చెందిన రాధాకృష్ణ అనే వ్యక్తి ప్రస్తుతం ఆ భూములు మా కుటుంబ సభ్యుల పేరు మీద ధరణిలో ఉన్నాయని అక్కస్సుతో కోర్టుకెళ్లి స్టే తీసుకువచ్చి



దళితులను బలహీన వర్గాలను ఆ భూమి నుండి వెళ్లగొట్టాలని ప్రయత్నం చేయడం అన్యాయమని అన్నారు. 70 ఏళ్ల కింద ఇచ్చినటువంటి భూములు ధరణిలో ఉన్నటువంటి లోసుగుల ఆధారంగా నేడు కొంతమంది పెద్దలు ఇలాంటి చర్యలకు పాల్పడడం దుర్మార్గం అన్నారు. వీటి విషయంపై రెవెన్యూ అధికారులు సమగ్ర విచారణ జరిపి ఏళ్ల తరబడి భూములు కబ్జా కలిగి సాగు చేసుకుని జీవిస్తున్న వారికే ఆ భూములు దక్కే విధంగా చూడాలని అన్నారు. అదేవిధంగా ఇండ్ల స్థలాలు పేదలకు చెందే విధంగా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని యెడల దళితులను ఐక్యం చేసి ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారుఈ కార్యక్రమంలో మచ్చ గోపాల్.,ఒగ్గు వీరబాబు మచ్చ మహేష్ మచ్చ బిక్షం మచ్చ కమలమ్మ, సైదులు, చిన్న సైదులు, ప్రదీప్ కర్ణాకర్ సందీప్ జై సైదులు చంద్రయ్య పున్నం శ్రీను మల్లేష్, కాకతీయ రఘుబాబు సత్యం కలరాణి సుజాత లావణ్య పద్మ తదితరులు పాల్గొని మరియు సిపిఐ ఎమ్ ఎల్ మాస్ లైన్ సంయుక్త డివిజన్ కార్యదర్శి వాస పల్లయ్య, టి యు సి ఐ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్, వాస కరుణాకర్ మాతాంగి విజయ్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు, గ్రామ అధ్యక్షుడు ఎడవెల్లి అరుణ్ కుమార్, ఒగ్గు వీరబాబు పాల్గొనడం జరిగింది.